TELANGANA
RESOURCE CENTRE
"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**"టిఆర్‌సి–చర్చ–126**

హైదరాబాద్, 14.06.2014:

**తెలంగాణ రిసోర్స్ సెంటర్** ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"తెలంగాణలో వ్యవసాయరంగం–విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు(నాణ్యత, లభ్యత, ధర)"** అనే అంశంపై 126 వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చలో డా|| ఎల్ జలపతిరావు, రిటైర్డ్ రిజిస్ట్రార్, అగ్రికల్చరల్ యూనివర్సిటీ, శ్రీ ఎస్. మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్, ఆల్ ఇండియా కిసాన్ సంఘం, శ్రీమతి పాశ్య పద్మ, స్టేట్ ప్రెసిడెంట్, ఎ.పి. రైతు సంఘం, డా|| జి.వి.రామాంజనేయులు, డైరెక్టర్, సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్(సిఎస్ఎ), శ్రీ తడకా రాజయ్య, రైతు సంఘం నాయకులు, వరంగల్, శ్రీ డి. అశోక్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్(రిటైర్డ్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్.....వక్తలుగా పాల్గొన్నారు.

తెలంగాణలో వ్యవసాయరంగంలోని సమస్యలను మిగతా ప్రాంతాలకు ఉన్న సమస్యలతోపాటు అనేక సమస్యలు ఎక్కువగా ఉన్నది వాస్తవం. దక్కన్ పీఠభూమి చాలా గొప్ప ప్రాంతం. ఈ ప్రాంతంలో పండిన పంట, విత్తనాలను మొత్తం భారతదేశంలో ఎక్కడైనా సాగు చేయవచ్చు. ఇప్పటినుంచీ ఇక పంటను మార్కెట్‌కు చేరేవరకూ అనుక్షణం రైతులకు కష్టాలే. రైతులు విత్తనాలకోసం క్యూలో నిలబడుతున్న పరిస్థితిని ఇప్పుడు మనం చూస్తున్నాం. విత్తనాలు దొరకవు. దొరికినా అవి నకిలీ విత్తనాలు. ఎరువుల విషయంలోనూ అదే పరిస్థితి. పురుగుల మందుల పరిస్థితి ఇంకా దారుణం.

ఒకప్పుడు విత్తనాలు ఎగుమతులు చేసిన మనం ఇప్పుడు దిగుమతులు చేసుకునే స్థితికి వచ్చాము. ఈ దేశంలో విత్తనాలు ఉన్నాయి. వాటిని సేకరించి రైతులకు అందించవచ్చు. కానీ వీట విషయంలో చట్టాలు కాకుండా, అమలుకు నోచుకోకుండా బహుళజాతి కంపెనీలు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి, శాసిస్తున్నాయి. బహుళజాతి కంపెనీవాళ్ళు వస్తే వ్యవసాయ కమీషనర్లు లేచి నిలబడే బానిసత్వంలో అధికారులు ఉన్నారు. చాలా దేశాలు సొంతంగా విత్తనాలు సేకరించి, ఉత్పత్తి చేసి పంపిణీ చేస్తున్నారు. కానీ మనదేశంలోని నాయకులు బహుళజాతి కంపెనీల చేతిలో కీలుబొమ్మలుగా ఉన్నారు. కాబట్టే ఈ పరిస్థితి.

2012 సం||లో దేశంలో మొత్తం 13754 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అందులో ఆంధ్రప్రదేశ్‌లో 2o572 మంది రైతులు (19%) ఆత్మహత్యకు పాల్పడ్డారు. 1997నుండి సంస్కరణలు అమలు జరుపుతున్న సంవత్సరమే ఆత్మహత్యలు ప్రారంభమైనాయి. ఎపి లో 2004-12 సంవత్సరాలలో ఏటా సగటున 2376మంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే నేడు ప్రభుత్వాలు సన్న–చిన్నకారు రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఒకవైపు చెబుతుండగానే మరోవైపు దారుణాలు చోటుచేసుకుంటున్నాయి. సంస్కరణ వ్యవసాయ ఉత్పత్తిని పెంచకపోగా రైతులను సంక్షోభంలోకి నెట్టాయి. సన్న–చిన్నకారు రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలివేస్తున్నారు.

వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయట పడేయాలంటే ముందు సమాజం లేదా వ్యవస్థ మారాలి. టెక్నాలజీ గురించి ఆలోచిస్తూ జపాన్ వంక, అమెరికా తరహా, కోస్తాంధ్ర తరహా అని ఆలోచిస్తున్నారు తప్ప ఇక్కడి భూమి, ఇక్కడి వనరులకు సరిపోయే పరిస్థితులలో వ్యవసాయం చేయకపోతే ఈ సంక్షోభం పోదు. ఈరోజు రైతులు మార్కెట్‌లో ఏ విత్తనాలు దొరుకుతాయో అవే పమటలు వేస్తున్నారు. అవి ప్రత్తి, మొక్కజొన్న. ఆఈ పంటలకు వేసే విత్తనాలు ఇక్కడి నేలకు సరిపోవు అనేది చాలా పరిశోధనలు తెలిపాయి. అయినా 70% జనాలు ప్రత్తిని వేస్తున్నారు. ఇటువంటి పంటల నుండి మలిపి మరోసారి విత్తనాలు చేసుకునే కందులు, జొన్నలు, రాగులు లాంటి పంటలవైపు ప్రభుత్వం ఇక్కడి వ్యవసాయాన్ని

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

మళ్ళించాలి. ఇక్కడి భూమిలో సేంద్రీయ శక్తి తక్కువ. దాన్ని పెంచుకోవాలి. విత్తనాల అమ్మకాలకు పర్మిషన్ఓస ఇచ్చేటప్పుడు దీనిగురించి ఆలోచించాలి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ 2004, 2009, 2014 లలో ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి ప్రభుత్వాలు వెంటనే వీటన్నింటిని దృష్టిలో పెట్టుకోవాలి.

ప్రధానంగా రైతులను సంక్షోభానికి గురిచేస్తున్నవి:

భూ సమస్య–కౌలుదారుల విస్తరణ–భూ సేకరణ–ప్రభుత్వ విధానాలు–కనీస మద్దతు ధరల నిర్ణయం–తగ్గింపు, బడ్జెట్ తగ్గింపు, విత్తన ప్రైవేటీకరణ, ఎరువుల సబ్సిడీ కోత, సాగునీరు వ్యాపారీకరణ, వ్యవసాయ విస్తరణ కుదింపు, ప్రైవేటు మార్కెట్ చట్టం మొ॥ విషయాలలో ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలి అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఛైర్మన్ ఎం. వేదకుమార్, బ్రహ్మాజీరావు, జె. దేవీ ప్రసాద్, అ. ప్రసాదరావు, జె. సురేష్, కె. రాములు, సురేందర్ రెడ్డి, సి. విద్యాసాగర్, కొమ్మిడి నర్సింహారెడ్డి, పిట్టల శ్రీశైలం, డి.వేలాద్రి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**టిఆర్సి**